# పరిష్కార మార్గంతో పరిశీలిస్తేనే
# సమభావం సమాజపరమయేది

అభిప్రాయాల ప్రకటనకు వేదికగా నిలిచింది.
ఆధునిక స్త్రీ భావపరిధి విస్తరించింది. సమా
జం, సంఘర్షణ, పోరాటం, విప్లవం వంటి
సమకాలీన జీవనంలోని సంఘటనల నెన్నింటి
నో తీసుకొని చక్కగా విశ్లేషించి సాహిత్య రూ
పంలో ఆవిష్కరించారు రచయిత్రులు. నాటి
సమాజంలో వేళ్లుపాతుకుపోయిన సతీ సహగ
మనం, బాల్య వివాహాలు, పరదా, విద్యాలోపం,
కన్యాశుల్కం, సాంఘిక అసమానత్వం, రాజకీ
య పరిజ్ఞాన లోపం వంటి ఘోరమైన మూఢా
చారాలతో యుద్ధంచేసి కందుకూరి, గురజాడ
వంటి స్త్రీ అభ్యుదయాన్ని ప్రోత్సహించే మాన
వీయులైన సంస్కర్తల చేయూతతో మహిళల
చీకటి జీవితంలో వెలుగు శకం ప్రారంభమైం
ది. తరువాత కాలంలో స్త్రీలు విద్యారంగంలో
సాధించిన గణనీయమైన అభివృద్ధి వల్ల భావప్ర
కాశం వల్ల అనేక కవితా సంపుటలు
వచ్చాయి.

సామాజిక స్పృహతో స్త్రీవాద కవిత్వాన్ని రె
ండు విధాలుగా విభజించి పరిశీలించవచ్చు.

సమకాలీన సమాజంలోని సమస్యలకు,
స్పందించి తమ సంవేదనను కవిత్వంలో వాస్తవి
కంగా రూపు కట్టించటం.

సమస్యలను గురించి చిత్రీకరించటమే కా
కుండా వాటికి పరిష్కారాలను సూచించడం.

నేడు స్త్రీలు విమోచనోద్యమ స్ఫూర్తితో
వ్రాస్తున్న కవిత్వంలో పురుషాధిక్య సమాజంలో
ఆదినుండే స్త్రీ ఎదుర్కొంటున్న ప్రతిసమస్య
నూ నిస్సంకోచంగా వర్ణిస్తున్నారు. మహిళల్ని

కూడా సూచిస్తూ రచిస్తున్నారు కొందరు కవ
యిత్రులు. దేశంలోని దిగజారిన ఆర్థిక వ్యవస్థ
వల్ల దారిద్ర్యాన్ని అనుభవించవలసి వచ్చి కు
టుంబ భారాన్ని పంచుకోవడానికి నడుంకట్టిన
స్త్రీ గడప దాటగానే మొట్టమొదట ఎదుర్కొం
టున్న 'మగ మద మృగాల' చూపులను గురిం
చి రాస్తూ చివరగా

ఇప్పుడు కళ్లను వెంటాడటానికి
కళ్లతోనే యుద్ధం చేస్తాను
కళ్లకే కాదు
ఈ దేశంలోని ఆడదానికి
వళ్లంతా ముళ్లుండే రోజు

ఎపుడొస్తుందా అని చూస్తున్నా నంటారు జ
యప్రభ.

మనదేశపు స్త్రీలను కృత్రిమ అలంకారాల
గురించి, అందంగా ఉండటం గురించి ఆలో
చించడం మానేసి

'రంగులద్దుకోలేని, అంకెల మధ్య శరీరా
న్నిఇముడ్చుకోలేని
నిరంతర శ్రమతో పెదవులు పగిలి చేతులు
కాయలు కాచి
రేగిన జుట్టుతో అలసిన కళ్లతో చింకి
పాతలతో
అందాన్ని ఖరీదు చేయలేని కోట్లాది మంది
అందహీనతని మనం ప్రేమిద్దాం
శ్రమ సౌందర్యాన్ని, మానవ విలువలను ప్రేమి
ద్దాం

—రమ్మంటుంది' విమల. భారత స్త్రీలకు కర్త
వ్యాన్ని బోధిస్తూ నేటి కవయిత్రులు వాస్తవాన్ని
గుర్తించి సాంప్రదాయపు ఇనుప సంకెళ్లలో తర
తరాలుగా బందీ అయిపోయిన స్త్రీని బయటి
ప్రపంచంలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తు
న్నారు, ప్రతి స్త్రీ ఆత్మపరిశీలన చేసుకొనే అవ
కాశాన్ని కల్పిస్తున్నారు.

జాతిలో సగభాగమైన మహిళల అభ్యుద
యాన్ని లక్ష్యంగా పెట్టుకొని స్త్రీ పురుషులు
ఒకరికొకరు సహకరించుకుని సమభావనతో
విశాల దృక్పథంతో సాగాలి. సమకాలీన సమా
జంలో స్త్రీల సమస్యలను గుర్తించి వాటి పరిష్కా
రానికై సమిష్టిగా అందరూ కృషి చేసే సాంప్ర
దాయం రావాలి. ఈనాడు కావాల్సినవి వాద
ప్రతివాదాలు కావు. అవగాహన, భారత స్త్రీ
ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కా
ర మార్గాన్ని సూచించాలన్న దృక్పథం, అటు
వంటి దృక్పథంలో కూడిన కవిత్వాన్ని ఆహ్వాని
ద్దాం.

— కొడూరి దుర్గా నాగరాజ్